పవన్ వ్యాఖ్యలపై నిరసన

ప్రజాశక్తి - భీమడోలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా గుండుగొలను పంచాయతీ పరిధిలోని వివిధ సచివాలయాలకు చెందిన వాలంటీర్లు బుధవారం నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు. పవన్ దిష్టిబొమ్మతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, గ్రామ కూడలిలో ఆ దిష్టిబొమ్మను దహనం చేశారు.

గుండుగొలనులో

ఆక్వాచెరువుల అక్రమ తవ్వకం ఆపాలి

ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం నిలపాలి

ప్రజారోగ్యం, పర్యావరణం, తాగునీటి చెరువులు, పంట భూములను కాపాడాలి

సిపిఎం ఆధ్వర్యాన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - కైకలూరు

నియోజకవర్గంలో అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు, నర్సాయపాలెంలో ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం తక్షణమే ఆపాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కార్మిక సంఘ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, కలిదిండి మండలాల్లో ఆక్వా చెరువులు అక్రమంగా తవ్వేస్తున్నారని, కైకలూరు మండలం నర్సాయపాలెంలో ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వాపై వచ్చే ఆదాయానికి ఆశించి విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండవల్లి మండలం కానుకొల్లులో దళితపేటకు సమీపంలో ప్రభుత్వ స్థలాలు, ఎక్స్‌ఆర్మీకి చెందిన భూముల్లో వైసిపి నేత చెరువులు తవ్విస్తున్నాడన్నారు. మురుగుబోదెను సైతం మూసివేశారన్నారు. కలిదిండి మండలం సీతారామపురం అగ్రహారంలో ఆరు గ్రామాలకు చెందిన మూడు వేల మందికి తాగునీటిని అందించే ఏడెకరాల తాగునీటి చెరువు పక్కన 20 ఎకరాల్లో ఆక్వా చెరువులు తవ్వుతున్నారన్నారు. కొండంగిలో ఎత్తిపోతల పథకానికి చెందిన మూడెకరాల భూమిని కబ్జా చేసి పెదలంక రోడ్డును నష్టపరిచేలా ఆక్వాచెరువులు తయారవుతున్నాయన్నారు. సానా రుద్రవరంలో దళితపేటలకు ఆనుకొని ఏడు ఎకరాల్లో చెరువులు తవ్వుతున్నారని, ముదినేపల్లి మండలం దేవపూడి, ఊటుకూరు గ్రామాల్లో పంటచేలు, చెరువులకు ఆనుకుని అక్రమంగా ఆక్వా చెరువులు తవ్వుతున్నారని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గం అంతటా పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు సాగుతున్నాయన్నారు. ఇప్పటికే వ్యవసాయ పనులు పూర్తిగా తగ్గి ఉపాధి కరువైందని, తాగునీరు కలుషితమై కిడ్నీలో రాళ్లు, కేన్సర్ వంటి రోగాలబారిన పడ్డామని, పంటచేలు చౌడుబారిపోతున్నాయని పేదరైతులు, ప్రజలు వాపోతున్నారని తెలిపారు. ఈ అక్రమ చెరువులు తవ్వితే తమకు తాగునీరే కాదు.. వాడకం నీరు కూడా దక్కదని ఊరంతా రోగాలబరిన పడతామని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. అక్రమ ఆక్వా చెరువు తవ్వకాలు ఆపకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా కైకలూరు మండలం పల్లెవాడ రెవెన్యూ నర్సాయ్యపాలెంలో నిర్మిస్తున్న ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం తక్షణం ఆపాలని డిమాండ్ చేశారు. కొల్లేరు ఐదో కాంటూరు పరిధిలో తాగునీటి చెరువులు, జగనన్న కాలనీల వల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి చేటు కల్గిస్తుందన్నారు. ప్రజల ఆవాసాలకు దూరంగా నిర్మించుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారులు అక్రమ చెరువుల తవ్వకాలు, ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు లేవని, ఒకసారి తాము చేయగలిగింది లేదని ఎంఎల్‌ఎతో మాట్లాడుకోమని చెప్పడం దారుణమన్నారు. కంచె చేను మేసినట్లు మంచినీటి చెరువులో పంట పొలాలు, ఆవాసాలకు చేర్చి ఆక్వా చెరువులు, ప్లాంటు నిర్మించకూడదన్న జిఒ నెం.7, 14, ఇతర నిబంధనలను సైతం ఉల్లంఘిస్తున్నారన్నారు. కైకలూరు ఎంఎల్‌ఎ డి.నాగేశ్వరరావు అండతోనే అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు, ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం సాగుతున్నాయని ఆరోపించారు. ఆయన, ఆయన అనుచరులు యజమానుల నుండి లక్షల్లో లంచాలు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా చెరువుల తవ్వకాలు, ప్లాంట్ నిర్మాణానికి అధికారులను అడ్డురానీయకుండా చూస్తున్నారనే ఆరోపణలు అన్నిచోట్లా వచ్చాయని చెప్పారు. కొద్దిమంది అక్రమ ఆక్వా చెరువుల పెత్తందారుల ప్రయోజనాలు తప్ప వేలాది మంది పేదల ప్రయోజనాలు తాగునీరు, ఆరోగ్యం, ఉపాధి ఎంఎల్‌ఎకు పట్టవా అని ప్రశ్నించారు. ఇకనైనా కొద్దిమంది పెత్తందారుల కొమ్ముకాసే వైఖరి విడనాడి వేలాది మంది పేదల ప్రయోజనాలను కాపాడేందుకు ఎంఎల్‌ఎ ముందుకు రావాలని కోరారు. అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు, ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం ఆపాలని, జిఒ నెం.7, 14 ప్రకారం అనుమతులను పునఃపరిశీలించాలని ప్రజల అభిప్రాయాలను గుర్తించాలన్నారు. మంచినీటి చెరువులు, పంట పొలాలు, రహదారులకు అన్నింటికీ మించి ప్రజారోగ్యం, పర్యావరణమే ప్రధాన లక్ష్యంగా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణాన్ని ప్రజల ఆవాసాలు, మంచినీటి చెరువులు, పొలాలకు దూరంగా నిర్మించుకునేలా అనుమతులు మార్చాలని కోరారు. ఎంఎల్‌ఎ ప్రజల పక్షాన ఉంటారో, పెత్తందారుల పక్షాన ఉంటారో తేల్చుకోవాలన్నారు.

17న ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా..

అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలు, ఫిషరీస్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఈ నెల 17న ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ణయించింది. బాధిత ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సమావేశం పిలుపునిచ్చింది. సమావేశంలో సిఐటియు నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన అక్రమ ఆక్వా చెరువుల వ్యతిరేక పోరాట కమిటీ, ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బోయిన శివనాగరాజు, పి.రమేష్, చిన్నం మాధవ, గంటా సోమయ్య, మన్నే నానిబాబు, ఎస్.శామ్యూల్, మెరుగు బాబూరావు, ఉండబత్తిన యెహోషువా, ఎల్లమెల్లి సునీత, డి.మరియమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఏర్పాటు చేయండి మహాప్రభో

8 తరగతులకు నలుగురే ఉపాధ్యాయులు

దాకరం యుపి పాఠశాల వద్ద తల్లిదండ్రుల నిరసన

ప్రజాశక్తి - ముదినేపల్లి

విద్యార్థులకు బోధనకు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ బుధవారం మండలంలోని దాకరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మాట్లాడుతూ ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు 72 మంది విద్యార్థులకుగాను ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఉన్న నలుగురు ఉపాధ్యాయులు ఇద్దరు నిర్వహిస్తున్నారన్నారు. దీంతో ఇప్పటి వరకు ఒక్క పాఠం సైతం పూర్తిస్థాయిలో బోధన జరగలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్జెక్టుల వారీ చెప్పే ఉపాధ్యాయులు లేకుండాపోయారని, దీంతో ఎనిమిది తరగతులకు అన్ని సబ్జెక్టులకు ఉన్న ఉపాధ్యాయులు బోధన సాగిస్తున్నారని తెలిపారు. ఇక్కడ నుంచి పిల్లలను ముదినేపల్లి హైస్కూల్‌కు ఆటోల్లో పంపాలంటే తమకు చాలా ఇబ్బందని, ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు.

శిక్షణకు వెళ్తుండటంతో ఇద్దరు మాత్రమే విధులు

నిరసన తెలుపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

జనసేనతోనే అభివృద్ధి సాధ్యం - తాడేపల్లిగూడెం సభలో పవన్ కళ్యాణ్



పవన్ అభివాదం

ప్రజాశక్తి - ఉంగుటూరు, తాడేపల్లిగూడెం

రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలన్నా జనసేనను గెలిపించాలని ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కోరారు. తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మద్యపాన నిషేధమంటూ అధికారంలోకి వచ్చిన జగన్ లక్ష కోట్లు పోగేయడాన్ని ప్రతిఒక్కరూ ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులు, అన్నదాతల సమస్యలపై మాట్లాడితే వైసిపి నేతలతో తమపై దుష్ప్రచారం చేయడంతో సిఎం జగన్‌పై గౌరవం పోయిందని, అందుకే ఏకవచనంతో సంబోధిస్తున్నానని చెప్పారు. అడ్డగోలుగా మైనింగ్, ఇసుక మాఫియాలతో సంపాదించిన జగన్‌కు ఈ రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు. వాలంటీర్ల ద్వారా ఇంటింటా సేకరించిన ప్రజల డేటా మొత్తం హైదరాబాదులో నానక్‌రామ్‌గూడాలో ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో పలుచోట్ల మహిళలపై అత్యాచారాలు జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జనసేన తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాసు పాల్గొన్నారు.

అలంపురం నుంచి ర్యాలీ

పెంటపాడు మండలం అలంపురంలోని జయ గార్డెన్స్ నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బుధవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు హైవే మీదుగా జువ్వలపాలెం, పోలీస్ ఐల్యాండ్, తాలూకాఫీస్ సెంటర్ మీదుగా హౌసింగ్ బోర్డు సెంటర్‌కు చేరుకున్నారు. జువ్వలపాలెం వద్ద అభిమానులు క్రేన్ సాయంతో పవన్‌కు గజమాల వేశారు.

గజమాలతో పవన్‌కు స్వాగతం

ప్రభుత్వ కార్యక్రమంలో పార్టీ నాయకులా..!

చక్రదేవరపల్లి సర్పంచి అసహనం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ప్రభుత్వ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేదికపై పెత్తనం చెలాయించడంపై చక్రదేవరపల్లి సర్పంచి సాయిల సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని చక్రదేవరపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచి సాయిల సత్యనారాయణ మాట్లాడుతుండగా ఇతర గ్రామానికి చెందిన మరో వైసిపి నేత ఆయనను అడ్డుకుని మాట్లాడటం ప్రారంభించారు. దీనిపై సర్పంచి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిపై ప్రత్యేక అధికారి రాముకు ప్రొటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సాయిల సత్యనారాయణ తెలిపారు. ప్రజల ఓట్లతో ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచిన సర్పంచి వేదిక మీద ఏం మాట్లాడాలో వేదిక ఎక్కే అర్హత లేని పార్టీ వ్యక్తులు చెబుతారా అని ప్రశ్నించారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్, డ్వామా పీడీ ఎ.రాము, తహశీల్దార్ స్లీవా జోజికి వినతిపత్రం అందజేశారు.

ప్రత్యేకాధికారి రామును ప్రోటోకాల్‌పై ప్రశ్నిస్తున్న చక్రదేవరపల్లి సర్పంచి

మృతుని తల్లిదండ్రులకు చెక్కు అందిస్తున్న మంత్రి రాజన్నదొర

నిందితులను కఠినంగా శిక్షిస్తాం

విద్యార్థి హత్య ఘటనపై గిరిజన సంక్షేమ శాఖా మంత్రి రాజన్నదొర

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

పులిరామన్నగూడెంలో గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థి హత్య ఘటనపై పోలీసు అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారని, నిందితులను గుర్తించిన వెంటనే వారిపై కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షిస్తామని డిప్యూటీ సిఎం, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. మండలం పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థి గోగుల అఖిల్‌వర్ధన్‌రెడ్డి మృతి నేపథ్యంలో బుధవారం పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ పాఠశాలలో బాలుడి తల్లితండ్రులను ఆయన కలిసి ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ విద్యార్థి మృతి ఘటన చాలా బాధాకరమని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిస్థితి చక్కబడే వరకు హాస్టల్‌లో భద్రత కోసం పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్‌లో పిల్లల రక్షణ, సంరక్షణ బాధ్యత సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్‌దేనన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి బాలుని మృతికి కారణమైన హాస్టల్ సిబ్బంది ముగ్గురిని వెంటనే సస్పెండ్ చేశామన్నారు. హాస్టల్ విద్యార్థులకు సంబంధించిన తల్లిదండ్రులు తాము హాస్టల్లో కొన్ని రోజులు బస చేసేందుకు సుముఖత తెలియజేస్తే, వారికి ఉచిత బస, భోజన సౌకర్యాలు కల్పించడంతోపాటు గౌరవ వేతనం కూడా చెల్లిస్తామన్నారు. వారి పిల్లలకు కూడా ధైర్యంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.10 లక్షల చెక్కును బాలుని తల్లిదండ్రులకు మంత్రి అందజేశారు. బాలుని తండ్రి ప్రస్తుతం వాలంటీర్‌గా పని చేస్తున్నారని, వారి కోరికపై అవుట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం, జగనన్న ఇల్లు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదే పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న మృతుని అన్నకు ఇక్కడ తమ్ముడు జ్ఞాపకాలు సమస్యగా ఉంటే వారు కోరుకున్న ప్రాంతంలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో విద్య అందిస్తామన్నారు. తొలుత ఘటనా స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం గిరిజన సంక్షేమ పాఠశాలలోని 6, 7, 8, 9, 10 తరగతులను పరిశీలించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పరిశీలించి, విద్యార్థులను కలిసి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ చేరుకుని హాస్టల్ పరిసరాలు, గదులు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, ఆర్‌ఒ ప్లాంట్, భోజన తయారీ హాలు పరిశీలించారు. హాస్టల్‌లోని సిక్ రూమ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థితో మాట్లాడారు. అవసరమైతే మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాలని, హాస్టల్ సిబ్బందిని మంత్రి ఆదేశించారు. హాస్టల్‌లో నిరుపయోగంగా ఉన్న బెడ్‌లను పరిశీలించి, వాటికి మరమ్మతులు, పెయింట్ వేసి వినియోగించాలని మంత్రి సిబ్బందిని ఆదేశించారు. మంత్రి వెంట గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మురళీ, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, పోలవరం ఎంఎల్ఎ తెల్లం బాలరాజు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ ఝాన్సీరాణి, డిడి టివిఎస్.నాయుడు, ఇఇ రమాదేవి, తహశీల్దార్ శాంతి పాల్గొన్నారు.

విద్యార్థిని హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

ఏలూరు: పులిరామన్నగూడెంలోని గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థి హత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆ సంఘ నగర కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో లెనిన్ మాట్లాడుతూ మొన్న జరిగిన పులి రామన్నగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలోకి బయట వ్యక్తి అర్ధరాత్రి 12 గంటలకు వచ్చాడంటేనే రక్షణ ఏస్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. అక్కడ హెచ్‌ఎం, వార్డెన్ విధి నిర్వహణలో ఎంత బాగా పనిచేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఈ పాఠశాల హెచ్‌ఎంపై గతంలోనే అనేక ఆరోపణలున్నాయని, మద్యం సేవించి విధులు నిర్వహిస్తారనే విమర్శలు ఉన్నాయని తెలిపారు. ఐటిడిఎ పరిధిలో అన్ని విద్యాసంస్థల్లో సరైన వసతులు, బోధనా సిబ్బంది లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక ఎంఎల్ఎ సైతం దీనిపై స్పందించకపోవడం దారుణమన్నారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వంశీసాయి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

దోషులను పట్టుకోలేరా: టిడిపి నేత బొరగం శ్రీనివాస్

బుట్టాయగూడెం: పులిరామన్నగూడెంలో విద్యార్థి హత్యకు సంబంధించి ఇప్పటికీ నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాస్ అన్నారు. ఇటీవల దొరమామిడి పంచాయతీ సరుగుడు ఆర్అండ్ఆర్ కాలనీలో బాలుడు కిడ్నాప్ అయ్యి రోజులు గడుస్తున్నా ఈ ప్రభుత్వానికి సిగ్గులేదని విమర్శించారు. ఇప్పటికైనా నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

రెన్యువల్ కోరుతూ మాతృభాషా వాలంటీర్ల ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మాతృభాషా విద్యా వాలంటీర్లను తక్షణమే రెన్యువల్ చేయాలని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం, మాతృభాషా విద్యా వాలంటీర్ల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఐటిడిఎ ఎదుట ధర్నా చేపట్టారు. మండలంలోని కెఆర్‌పురం ఐటిడిఎ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఇన్‌ఛార్జి పిఒ జివివి.సత్యనారాయణకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, మాతృభాషా విద్యా వాలంటీర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కుంజా నవీన్ మాట్లాడుతూ 2021-22 విద్యాసంవత్సరంలో ఐటిడిఎ పరిధిలో 101 మంది విద్యా వాలంటీర్లు విద్యా బోధన చేస్తే రెండు నెలల వేతనాలు బకాయిలు నేటికీ ఇవ్వలేదన్నారు. 2022-23 విద్యాసంవత్సరం నుంచి నేటి వరకు మాతృభాషా విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేయలేదన్నారు. మాతృభాషా విద్యా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ఈ విద్యాసంవత్సరానికి పాత బకాయి వేతనాలిచ్చి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ సమస్యలపై పిఒ జివివి.సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని, త్వరలోనే అందరినీ విధుల్లోకి తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరరావు, మాతృభాషా వాలంటీర్లు బి.సీత, వెంకటేష్, ప్రసాద్, వెంకాయమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న మాతృభాషా వాలంటీర్లు

కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో..

ఫీజుల దోపిడీ అరికట్టాలి

సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు

కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో అధికంగా వసూలు చేస్తున్న ఫీజులను అరికట్టాలని సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్ విద్యాశాఖ అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నగర కమిటీ సమావేశం బి.సోమయ్య అధ్యక్షతన జరిగింది. కిషోర్ మాట్లాడుతూ తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని తల్లిదండ్రులు ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నారని, దాన్ని అవకాశంగా తీసుకుంటున్న విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో నిలువ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల్లో తమ పిల్లలకు ఫీజులు కట్టడానికి అప్పుల పాలవుతున్నారన్నారు. 2009 విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, అది ఎక్కడా అమలు కావడం లేదని విమర్శించారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో నర్సరీ, ఎల్‌కెజి మొదలుకొని వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయా విద్యా సంస్థల్లో 1 నుండి 5వ తరగతిలోపు రూ.25 వేలుపైబడి, 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.50 వేలకుపైగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. జిఒ నెం.53, 54 ప్రకారం 2021 నుండి 24 వరకు నర్సరీ నుండి 5వ తరగతి వరకు రూ.11 వేలు, ఆరు నుండి పదో తరగతి వరకు రూ.15 వేలు, కాలేజీ విద్యార్థులకు ఎంపిసి, బైపిసి గ్రూపులకు రూ.17,500, సిఇసి, హెచ్ఇసి గ్రూపులకు రూ.15 వేలు మాత్రమే వసూలు చేయాలని చెబుతుందని గుర్తు చేశారు. విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పిస్తే రూ.20 వేలు ఫీజు వసూలు చేయవచ్చని జిఒ చెబుతుందని గుర్తు చేశారు. విద్యార్థులను తమ స్కూలు బస్సుల్లో తీసుకొస్తే కిలోమీటర్‌కు రూపాయి 20 పైసలు మాత్రమే వసూలు చేయాలని అన్నారు. అయితే కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థలు ప్రభుత్వం ఇచ్చిన జిఒలను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని నియంత్రించాల్సిన విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా విద్యా శాఖాధికారులు, ప్రభుత్వం కార్పొరేటు, ప్రయివేటు విద్యాసంస్థల్లో 2009 విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయించాలని డిమాండ్ చేశారు. జిఒ నెం.53, 54 ప్రకారం ఫీజులు వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నగర నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాధరావు, కె.రామాంజనేయులు, వివివిఎన్.ప్రసాద్, జి.రవికిషోర్, వైఎస్.కనకారావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నియంత్రించాలని ర్యాలీ

ప్రజాశక్తి - కైకలూరు

పర్యావరణ పరిరక్షణకు, భావితరాలకు సంపూర్ణమైన వాతావరణం అందించేందుకు, వాతావరణ కాలుష్య నివారణకు ప్లాస్టిక్ వస్తువులను నివారిద్దాం- పేపర్ బ్యాగులను వినియోగిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్‌పి శ్రీమతి డి.మేరీప్రశాంతి ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏలూరు డిఎస్‌పి శ్రీనివాసరావు సూచనలపై కైకలూరు ఇన్స్‌పెక్టర్ ఆకుల రఘు, కైకలూరు పోలీస్ సిబ్బంది, రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులతో కలిసి బుధవారం ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రిన్సిపాల్ శ్యామల పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

పోలవరం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పోలవరం-2 సచివాలయ పరిధిలోని నూతనగూడెం రామాలయంలో బుధవారం అమలు చేశారు. 60 సంవత్సరాల దాటిన వృద్ధులందరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లు అందించారు. అవసరమైన వారికి కంటికి సంబంధించిన ఆపరేషన్లు కూడా నిర్వహించారు. నేత్ర వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ బుధవారం బెస్తావీధి, పాతనూతనగూడెం, కమ్మరగూడెం ప్రాంతాల్లో 64 సంవత్సరాలు దాటిన 54 మందికి పరీక్షలు నిర్వహించి ఇద్దరికి ఉచితంగా కంటి ఆపరేషన్‌కి ఏర్పాటు చేశామన్నారు. 52 మందికి ఉచితంగా కళ్లజోళ్లు, మందులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యాధికారి శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి కె.నాగలక్ష్మి, సుబ్బలక్ష్మి, రత్నాజీ, అరుణకుమారి పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ప్రారంభం

పెదవేగి: జగన్నాధపురంలో కోర్టేవా అగ్రిసైన్స్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రాన్ని(వాటర్ ఫిల్టర్) దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కొఠారు రామచంద్రరావు, ప్రజా ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'బడేటి బుజ్జి ఆశయాలను అనుసరిస్తాం'

ఏలూరు టౌన్: కీర్తిశేషులు బడేటి బుజ్జి ఆశయాలను అనుసరిస్తామని టిడిపి ఎస్‌సిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ అన్నారు. బడేటి కోట రామారావు (బుజ్జి) 59వ జయంతి సందర్భంగా స్థానిక నవాబు పేటలో కాలవగట్టు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద బుజ్జి జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ బడేటి బుజ్జి 4వ డివిజన్‌కి రూ.7కోట్లు ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులిచ్చి డివిజన్‌ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. డ్రయినేజీకి అధిక నిధులు కేటాయించి కచ్చా డ్రయిన్లు, అంతర్గత రహదారులు, పార్కులతో డివిజన్‌ను ఆదర్శప్రాయంగా నిలిపారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి టిడిపి 10 డివిజన్ల క్లస్టర్ ఇన్చార్జి అమరావతి అశోక్, 3వ డివిజన్ టిడిపి అధ్యక్షులు చనపతి వెంకటరమణ, కార్యదర్శి జాలా శివశంకర్, వీరబత్తిన రత్తయ్య, తోమాటి విక్కి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

ఆగిరిపల్లి: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్య పర్చటంతో పాటు, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏలూరు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి దయాల ఆశా ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని అడవినెక్కలం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించి, ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్, ఇ-ఆశాయాప్, ఆర్‌సిహెచ్ అనమోల్ స్టార్, ఎంఎల్‌హెచ్‌పి యాప్, ఇహెచ్‌ఆర్‌ల గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి జె.జగన్మోహనరావు, ఎంఎల్‌హెచ్‌పి సింధూ, అప్పారావు, ఎఎన్‌ఎం అనిత, ఆశావర్కర్ పాల్గొన్నారు.

వైద్యులకు నగదు పురస్కారం

నూజివీడు రూరల్: ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డా.ఆర్.నరేంద్ర సింగ్, గైనకాలజిస్ట్ డా.కె.అనూషలకు ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ బుధవారం నగదు పురస్కారాలను అందజేశారు. బిడ్డకు, బిడ్డకు మధ్య గ్యాప్ పెంచడానికి మొదటి కాన్పు అయిన మహిళలకు కాపర్ టీ అత్యధిక మందికి వేసినందుకు ప్రథమ బహుమతికి నరేంద్రసింగ్, ద్వితీయ బహుమతికి అనూష ఎంపిక అవ్వడంతో ఈ పురష్కారాన్ని అందుకున్నారు.

రైతు సమస్యలపై గ్రామసభ

నూజివీడు రూరల్: మన గ్రామం-మన విశ్వవిద్యాలయం కార్యక్రమంలో భాగంగా మామిడి పరిశోధనా శాస్త్రవేత్తలు మండలంలోని పోతిరెడ్డిపల్లిని 2023-24 సంవత్సరానికి దత్తత గ్రామంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. రైతులు ఎదుర్కొనే ఇబ్బందులు, పంటలను ఆశించే పురుగులు, తెగుళ్లు, వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, డ్వాక్రా సంఘాల అభివృద్ధి కార్యక్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల కార్యక్రమాలు, ఆర్గానిక్ ఫార్మింగ్, వివిధ ఉద్యాన పంటల (పూలు, కూరగాయులు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు) విశిష్టతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త బి.కనకమహాలక్ష్మి, శాస్త్రవేత్త జి.స్రవంతి, సర్పంచి సుజాత, ఉప సర్పంచి రాము, పంచాయతి కార్యదర్శి వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

'పవన్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న వైసిపి'

ప్రజాశక్తి - భీమడోలు

వాలంటీర్ల వ్యవస్థను ఉద్దేశించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వైసిపి వక్రీకరిస్తుందని జనసేన భీమడోలు మండల శాఖ అధ్యక్షులు పత్తి మదన్ ఆరోపించారు. దీనిలో భాగంగా పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పాల్గొన్నారు.

టి.నరసాపురం: టి.నరసాపురంలోని అంబేద్కర్ సెంటర్లో పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి జనసేన నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అడపా నాగరాజు, చిన పెంటారావు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: కొత్త బస్‌స్టాండ్ సెంటర్‌లో బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి జనసేన జంగారెడ్డిగూడెం పట్టణ, మండలం కమిటీల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడి: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై జనంలో ఆదరణ పెరుగుతుందని జనసేన నియోజకవర్గ కన్వీనర్ మేక ఈశ్వరయ్య అన్నారు. చింతలపూడి పట్టణంలో జనసేన మండల అధ్యక్షులు మధుబాబు అధ్యక్షతన పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కోట్టేరవి, చిపూరి రమేష్, మేనేని నరసింహరావు, తూము విజయ్ కుమార్, నాగ వెంకటేశ్వరరావు, పోతుల శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగు భూముల పట్టాల కోసం పోరాటం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

అనాదిగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు, హక్కుల కోసం సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం బికెఎంయు మండల కార్యదర్శి గోలిమే బాలయేసు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జెవి.రమణ రాజు, పి.ఘటోత్కచుడు, బి.ఆశీర్వాదం, జె.లక్ష్మణ్, లొట్ల శ్రీను, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

మహిళ మెడలో గొలుసు అపహరణ

ప్రజాశక్తి - ముసునూరు

పట్టపగలు పశువులు తోలుకెలుతున్న ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు అపహరించారు. మండలంలోని బలివేగ్రామ శివారు వెంకటాపురానికి చెందిన భువనేశ్వరి అనే మహిళ తమ పోలంలోకి పశువులను మేత కోసం తోలుకెలుతుండగా, బైకుపై ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆమె చీరతో నోరు కట్టేసి మూడు కాసుల బంగారం గొలుసు దోచేశారు. దీంతో ఆమె ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ యం.కుటంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

జీలుగుమిల్లి మండలం రాచన్న గూడెంలో..

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ప్రజలందరూ జగనన్నసురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కొర్స.పోసమ్మ తెలిపారు. సోమవారం రాచన్న గూడెం పంచాయతిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్షలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు సేవలందించడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వసంతరావు, తహాశీల్దార్ సుందర్ సింగ్, ఎంపిడిఒ కృష్ణప్రసాద్, సచివాలయం కన్వీనర్ వనమా రామకృష్ణ, సర్పంచి సున్నం. వరలక్ష్మి, సంధా.ప్రసాద్ పాల్గొన్నారు

ఏలూరుటౌన్: దెందులూరు మండలంలోని జోగన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. జెడ్‌పి ఛైర్మన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

భీమడోలు: జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు పాల్గొని బటన్ నొక్కగానే అర్హులైన లబ్ధిదారులకు అవసరమైన డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు జాప్యం లేకుండా ఉచితంగా అందుతాయని తెలిపారు. పొలసానిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హుసేన అధ్యక్షతన జగనన్న సురక్షను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సాధారణంగా ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు సంక్షేమ పథకాలు ప్రకటించి వాటిలో కొన్నింటిని మాత్రమే అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు తుమ్మగుంటి భవానిరంగా, సర్పంచిల చాంబర్ అధ్యక్షురాలు సునీత మాన్సింగ్, ఎఎంసి ఛైర్‌పర్సన్ ఇంజెట్టి నీలిమ జూనియర్ పాల్గొన్నారు.

చింతలపూడి: అర్హత ఉండీ నిర్దేశించిన ధృవీకరణ పత్రాలు లేని కారణంగా కొంతమంది ప్రజలు సంక్షేమ కార్యక్రమాలు పొందలేకపోతున్నారని చింతలపూడి ఎఎంసి ఛైర్మన్ జగ్గవరపు జానాకిరెడ్డి, సర్పంచి తుల్లిమిల్లి రాణి తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్కరూ మిగిలిపోకూడదన్న ఉద్దేశ్యంతో ధృవీకరణ పత్రాలను లబ్ధిదారుల ఇంటికే ఉచితంగా అందించేందుకు 'జగనన్నసురక్ష' కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. చింతలపూడి మండలం యర్రగుంటపల్లి 1 సంచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాంబాబు, జడ్‌పిటిసి మోలుగుమాటి నీరజసుధాకర్, కుటుంబరావు, ప్రసాద్, తహశీల్దార్ కృష్ణజ్యోతి, ఇఒపిఆర్‌డి విక్టర్ ప్రసాద్, ప్రముఖ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ముసునూరు: సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య లక్ష్యమని నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకటప్రతాఫ్ అప్పారావు అన్నారు. బుధవారం గుళ్లపూడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిడిఒ జి.రాణీ ఆధ్వర్యంలో 1197 రకాల డాక్యుమెంట్ల్ గ్రామస్తులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి డాక్టరేట్ ప్రతాఫ్, వైస్ ఎంపిపి కోటగిరిరాజానాయన, సర్పంచి రాజబోయిన శ్రీదేవి పాల్గొన్నారు.

టి.నరసాపురం: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణరాజు(సూరిబాబు) అన్నారు. మండలంలోని రాజుపోతేపల్లిలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సూరిబాబు పలు రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంతు రమాదేవి, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు వాసిరెడ్డి మధు, శ్రీనురాజు, ఉమ్మడి తేజ, అంజిబాబు పాల్గొన్నారు.

పోలవరం: ప్రగడపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యఅతిథిలుగా ఎంపిడిఒ జి.శ్రీను, ఎంఆర్‌ఒ బి.సుమతి, జడ్‌పిటిసి కులుం హేమకుమారి, ప్రగడపల్లి సర్పంచి కలుం బాపిరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మీడియం సింగరాజు, ఎంపిటిసి దాపర్తి మోహనరావు, ప్రజలు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: గ్రామాల్లో మౌలికవసతులు ఏర్పాటు చేయటమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని, నూజివీడు నియోజకవర్గ ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండల పరిధిలోని కృష్ణవరం గ్రామంలో బుధవారం ఆయన త్రాగునీటి పైప్‌లైన్, సిసి రోడ్డును ప్రారంబోత్సవాలు చేయడంతో పాటు, అంగన్‌వాడీ భవనం నిర్మాణం, మల్టీపర్పస్ హాల్, నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కమ్మిలి జ్యోతి, జడ్‌పిటిసి పి.వీరబాబు, ఎంపిపి జి.అనూష, మండల ప్రత్యేకాధికారి పి.వెంకటరత్నం, తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు, ఎంపిడిఒ పి.శంకరరావు, వైసిపి నాయకులు నరశింహారావు, రాంబాబు, హరిబాబు, సుబ్బయ్యలు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువలో సేవలు

ముదినేపల్లి: ప్రజలకు మరింత చెరువులో ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఎల్‌ఎ దూల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చిగురుకోటలో సచివాలయం వద్ద బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎన్‌ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ సేవలను నేరుగా, పారదర్శకంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి రాచూరి రాధా, గ్రామ ఎపిటిసి పేరం లక్ష్మి పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలోని లోకుముడి సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరావు పాల్గొని మాట్లాడారు. జగనన్న సరక్షను అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: దొర మామిడి సచివాలయం 2, పరిధి తెల్లవారిగూడెంలో జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, గిరిజన శాఖా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పిడికి రాజన్నదొర పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, జడ్‌పిటిసి మొడియం రామతులసి, సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నూజివీడురూరల్: నూజివీడు ప్రభుత్వ ఐటిఐలో ఖాళీగా వున్నా ట్రేడ్లలో ప్రవేశానికి 2023-24 విద్యాసంవత్సరానికి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ దేవరకొండ భూషణం బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 31వ తేదీలోగా ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 08656232711 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

లో ఓల్టేజీ సమస్య పరిష్కారానికి కృషి

జంగారెడ్డిగూడెం: పట్టణంలో లోఓల్టేజ్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని విద్యుత్‌శాఖ డిఇ రాధాకృష్ణ తెలిపారు. వేసవిలో లోఓల్టేజ్ సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్‌లో తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలో పట్టణంలో థర్డ్ వైర్ ఏర్పాటు పూర్తి చేస్తామన్నారు. విద్యుత్ పొదుపు, భద్రతా నియమాలపై ప్రత్యేక దృష్టి సారించామని, సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

ఆయిల్‌పామ్ రైతులకు చేరువగా గోద్రెజ్

ద్వారకాతిరుమల : దేశవ్యాప్తంగా ఆయిల్‌పామ్ రైతులకు మరింత చేరువయ్యేలా మరో 30 గోద్రెజ్ ఆగ్రో లిమిటెడ్ సమాధానం సెంటర్‌లను ప్రారంభించబోతున్నామని గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బర్జీస్ గోద్రెజ్ వెల్లడించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించేందుకు గోద్రెజ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఆయిల్‌ఫామ్ రైతుల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆయిల్ ఫామ్ రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - మండవల్లి

పేద విద్యార్థుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని సిఆర్‌పి సుబ్రహ్మణ్యం తెలిపారు. మోకాస కలవపూడి గ్రామానికి చెందిన విద్యార్థులు జయ మంగళ ఈశ్వర్ బాబు, జయ మంగళ సంతోష్ పెరికే గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకూ చదివి అనంతరం విద్యకు దూరం అవడంతో వారి తల్లిదండ్రులతో బుధవారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండి విద్యను అభ్యసించాలని, పనులలో, కర్మాగారాలలో ఉండకూడదని అన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందిస్తుందన్నారు. పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజన పథకాన్ని రుచికరంగా వండి పెడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివిఎస్- ఎస్ జి.ప్రసాద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మల సురేష్, జిల్లా అధ్యక్షులు వెట్టి సుబ్బన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతుకుల సంఘం ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో కోట రామచంద్రపురం ఐటిడిఎ ముందు పోడుభూముల రైతులతో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో పాల్గొన్న ఎఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మలు సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో గిరిజనులు తరతరాలుగా జీవిస్తున్నారన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ఆర్‌ఒఎఫ్‌ఆర్ పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల శ్రీనివాస్, కారం రాఘవ, తగరం బాబురావు, నాయకులు పాల్గొన్నారు.

సాగు భూములకు హక్కులు కల్పించాలని ధర్నా

ప్రజాశక్తి - చాట్రాయి

జగన్నాధపురానికి చెందిన రైతులు తాము 40 ఏళ్ళుగా సాగు చేస్తున్న భూములకు సాగు హక్కులు కల్పించి, పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, రైతు భరోసా వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ చాట్రాయి తహశీల్దార్ కార్యాలయం వద్ద అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కార్యదర్శి డి.పుల్లారావు మాట్లాడుతూ సోమవరం రెవిన్యూ పరిధిలో ఆర్‌ఎస్ నెంబర్ 558/6లోని 40 ఎకరాల భూమిని 25 కుటుంబాల పేద రైతులు 70 సవత్సరాలుగా సాగు చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. పేదలైన తాము సాగు చేస్తున్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని చీకటి రామకృష్ణ, పానుగంటి రంగారావు అను రైతులు అన్నారు. ఒక భూస్వామికి 300 ఎకరాలకు జమిందారి పట్టా ఉంటే, 500ఎకరాలకు పైగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని ఆరోపించారు. జగన్నాధపురం పేద రైతులు తమకు సాగు హక్కులు కల్పించాలని కోరుతూ గౌరవ హైకోర్టులో దావా వేసినట్లు దావా నెం.డబ్ల్యుపి నెంబర్ 3290/2023గా నమోదైందని పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటి రామకృష్ణ, పసుమర్తి సత్యనారాయణ, పానుగంటి రంగారావు, చిమట నాగమణి, పందిగల వీర వెంకటేశ్వరరావు, పేరమ్ సూరయ్య, సత్యవతి పాల్గొన్నారు.

విద్యార్థి అనుమానాస్పద మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని పులిరామన్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రం పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న గోగుల అఖిల్‌వర్ధన్‌రెడ్డిని హత్య బాధాకరమని, అత్యంత దారుణమని ఆదివాసీ టీచర్స్ అసోషియేషన్(ఎటిఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి సరియం నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కమిటీ అధ్వర్యంలో అత్యవసర సమావేశం బుట్టాయిగూడెం, సింగన్నపల్లి కమ్యూనిటీ హాలులో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థి ఈవిధంగా విద్యాబుద్దులు నేర్పే పాఠశాలలోనే హత్యకు గురికావడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హత్యకు కారకులైన వారిని తక్షణమే గుర్తించి, సమగ్ర విచారణ జరిపి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎటిఎ నాయకులు జలగం రాంబాబు, తెల్లం రాములు, వంజం ధర్మరాజు, సోదేం రాజు, కారం దారయ్య, పూరేం సీతారాములు, కొమరం శ్రీనివాస్, చిర్రి దేవరాజు, ఇరపా సూర్యచంద్రం, పాయం రమేష్, ధర్ముల బాబూరావు, తెల్లం గంగరాజు, కుంజా వెంకటేశ్వరరావు, తెల్లం వెంకటేష్, కూరం రమేష్, బంధం వీరబాబు, పూనెం సుందర్, పైదా సురేష్, కంగాల రామకృష్ణ పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ఏలూరు అర్బన్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 12 మంది తలసేమియా వ్యాధి చిన్నారులకు రక్తమార్పిడి నిర్వహించినట్లు జిల్లా ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోనే కాకుండా చుట్టుపక్కలున్న జిల్లాల నుంచి తలసేమియా వ్యాధి పిల్లలు రక్తమార్పిడిని చేయించుకోవడానికి రెడ్‌క్రాస్ భవనానికి వస్తున్నారన్నారు. వారందరికీ తగిన రక్త యూనిట్లను సమకూర్చడం కష్టతరమవుతుందని, కాబట్టి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా విరివిగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి తలసేమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. బుధవారం తలసేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 30 మందికి మధ్యాహ్నం ఉచిత భోజనం ఏర్పాటు చేసిన దాత విశ్రాంత ఉపాధ్యాయురాలు నాగులబేబీ సరోజినీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, డాక్టర్ ఆర్ఎస్ఆర్ కె.వరప్రసాదరావు, కస్తూరిబాయి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I ADDAGALLA JE JE LAKSHMI W/O. ADDAGALLA SRI VENKATESWARA BABU, D.NO. 1-121/1, MUTYALAMMA TEMPLE STREET, SEETHARAMAPURAM POST, NARASAPURAM MANDAL, W.G.DT. A.P. HAVE CHANGED MY NAME FROM ADDAGALLA JEY JEY LAKSHMI (OLD NAME) TO ADDAGALLA JE JE LAKSHMI (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME ADDAGALLA JE JE LAKSHMI.

దస్తావేజులు పోయినవి

మా క్లయింటు అయిన గుర్రం శివకుమార్, s/o. వెంకటేశ్వరరావు, మాదేపల్లి గ్రామం, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, బొద్దనపల్లి గ్రామ పంచాయితీ, బొద్దనపల్లి గ్రామంలోని ఆర్.యస్.నెం. 99/3ఎ2ఎ రు దాఖలా య.0-19ట్లు భూమి మా క్లయింటు పేర ఏలూరు ఆర్.వో.లో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 8137/2017 రుగా రిజిష్టరు కాబడినది. సదరు నెం. 8137/2017రు గల ఒరిజినల్ క్రయ దస్తావేజు నా క్లయింటు వారి ఇంటివద్ద నుండి ఏలూరు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. సదరు ఒరిజినల్ క్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపర్చగలరు. Tigiripalli Subbarao, Advocate, Eluru, Cell : 94400 20815

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT BHIMAVARAM
O.S. No. 72/2022

Between
Ista Durga ... Plaintiff
Vs
Chinnimilli Ademma @ 8 others ... Defendants

పై నెంబరు గల డిక్లరేషన్ దావాను వాది గారు శ్రీ కోర్టువరి ఎదుట దాఖలు పరిచారు. సదరు దావా నందు గల మొదటి ప్రతివాదియైన చిన్నిమిల్లి ఆదెమ్మ భర్త (లేటు) కాంతారావు, డోర్ నెం. 26-5-24, కుమ్మరవీధి, భీమవరం, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా వారు శ్రీ కోర్టువారి దావా సమన్సు అందుకొనక జాప్యం చేయుచున్నారు.

సదరు మొదటి ప్రతివాదియైన చిన్నిమిల్లి ఆదెమ్మగారి హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు 28-7-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున మొదటి ప్రతివాది తేది 28-7-2023 ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా కానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల శ్రీ కోర్టువారు మొదటి ప్రతివాది పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో ప్రకటించటమైనది.)
వాయిదాతేదీ: 28-7-2023

ఇట్లు
ఎం.వి.రామారావు,
న్యాయవాది, విజయవాడ.
సెల్ : 8790735355

నోటీసు
మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ
ఓ.యస్. నెం. 125/2022

కె.ప్రవీణాచౌదరి ... వాది
మరియు
వేగుంట హనుచంద్ర మరియు ఇద్దరు ... ప్రతివాదులు

పైన తెలిపిన దావాలో ప్రతివాదులు అయిన 1) వేగుంట హనుచంద్ర తండ్రి : వెంకటేశ్వరరావు (ప్రస్తుతం అమెరికా), పర్మినెంట్ అడ్రస్ : డోర్ నెం. 7-90, వేణుగోపాలస్వామి గుడి వద్ద, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరుజిల్లా. ఇ-మెయిల్ : hanu7373@yahoo.com
2) వేగుంట శ్రీచంద్ర తండ్రి : వెంకటేశ్వరరావు (ప్రస్తుతం అమెరికా), పర్మినెంట్ అడ్రస్ : డోర్ నెం. 7-90, వేణుగోపాలస్వామి గుడి వద్ద, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరుజిల్లా. ఇ-మెయిల్ : srichandra33@outlook.com
3) వేగుంట ఉమాచౌదరి, భర్త : వెంకటేశ్వరరావు, డోర్ నెం. 7-90, వేణుగోపాలస్వామి గుడి వద్ద, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరుజిల్లా.

వీరియొక్క హాజరు నిమిత్తం కోర్టువారు కేసును ది. 25-7-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు ప్రతివాదులు సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు సదరు కోర్టులో హాజరయి వారి యొక్క వాదనలు వినిపించుకొగలరు. అలా కోర్టుకు రాని యెడల సదరు కేసులో తెలుపునది ఏమియు లేదని భావించి వారియొక్క పరోక్షంలో కేసును విచారించి తీర్పు చెప్పగలరని తెలియజేయటమైనది.

కోర్టువారి అనుమతితో ఇవ్వబడిన ప్రకటన
వాయిదాతేది: 25-7-2023

ఇట్లు
ఆలూరి సుధాకరరావు,
అడ్వకేట్,
సెల్ : 9392133535

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పాలకొల్లు
O.S. No. 220/2021

Between:
యాండ్ర కృష్ణ -వాది
Vs
బండి సత్యన్నారాయణ -ప్రతివాది

బండి సత్యన్నారాయణ, S/o. సుబ్బారావు, చర్చి వద్ద, పెదమామిడిపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంథంలో ప్రతివాదికి అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా దావా సమన్సు జారీ చేసిన ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున శ్రీ కోర్టు వారు ప్రతివాదికి ఈ పత్రికాముఖంగా సమన్సు జారీ ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున ప్రతివాది **ది. 01-08-2023న ఉదయం 10.30 ని॥లు** లగాయితు శ్రీ కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలియచేయవలసినది. లేని ఎడల సదరు గ్రంథం మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం)
బొంతు నాగభూషణరావు (గాంధీ)
పాలకొల్లు బొంతు ప్రతిభ, అడ్వకేట్స్
12-7-23 పాలకొల్లు, సెల్: 9849592095

దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, సూరేపల్లి గ్రామానికి చెందిన కంకట నాగభూషణం, S/o. చంద్రయ్యకు చెందిన భూమి ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు ది. 19-5-2023వ తేదీన నూజివీడు నుండి ముసునూరు బస్సులో వెళుతూ వుండగా మార్గ మధ్యలో పోయినవి. ఈ దస్తావేజులలో R.S. No. 128/6 లో 1 ఎకరం భూమి కలగి యున్నవి. ఈ ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కంకట నాగభూషణం
S/o. చంద్రయ్య, సూరేపల్లి గ్రామం
సెల్: 9493614490

In the Court of the Principal District Judge, Eluru
M.V.O.P. No. 124/2021

Between:
Yannamsetti Suryarao ...*Petitioner*
AND
Bellapu Mani Prasad ...*Respondent*

R-1. Bellapu Mani Prasad, S/o. Satyam, Driver of Lorry No. AP 37 T 2663, AP Transco, Sub-Station, Chinthalapudi, W.G.Dist.,

పై నంబరు అప్పీలులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 04-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్:9848689999

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి, ప॥గో॥జిల్లా, ఏలూరు
F.D.I.A. No. 945/2019
O.S. No. 76/2009

Between:
పాలిశెట్టి వెంకటరావు -పిటీషనరు/వాది
మరియు
బంటు బాబురావు వగయిరాలు -రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

పిటీషనరు/వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన అల్లు చంద్రప్రియ, W/o. చంద్రశేఖర్, C/o. అల్లు సాంబశివరావు, గుండుగొలను, భీమడోలు మండలం, ఏలూరు జిల్లా, ప్రస్తుతం B-211 (2nd Floor), పటేల్స్ గ్రీన్ ఫ్రంట్, మెహార్ రోడ్, యప్రాల్, సికింద్రాబాద్ - 500087, తెలంగాణా రాష్ట్రం అను వారికి పై కోర్టులో **ది. 25-7-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొన వచ్చును. లేని ఎడల సదరు పిటీషన్ తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందు మూలముగా తెలియపర్చుకొనవచ్చును.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ, అడ్వకేట్స్
ఏలూరు శ్రీరామనివాస్, అశోకనగర్
ది.09-7-2023 ఏలూరు, ఏలూరు జిల్లా

In the Court of the Ist Additional District Judge, Eluru
M.V.O.P. No. 294/2021

Between:
Vanjarapu Siva Sankar ...*Petitioner*
AND
Nalla Prabhakar ...*Respondent*

1. Nalla Prabhakar, S/o. Ganesh, Driver of the Lorry No. AP-16-TX-7289, R/o. 3C-17-10/1, Western Street, Eluru, W.G.Dt.,
2. Janyavula Sudhakar, S/o. Chalapathi Rao, Owner of the Lorry No. AP-16-TX-7289, R/o. 3C-17-10/1, Padamara Street, Eluru, West Godavari District.

పై నంబరు అప్పీలులో రెస్పాండెంటు 1 మరియు 2 అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు ఎన్నిసార్లు పంపినా మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు వాదన నిమిత్తం **ది. 10-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.వి.కృష్ణారెడ్డి, అడ్వకేట్
ఏలూరు, సెల్:9848689999

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 95/2022

1. శ్రీమతి యండపల్లి అరుణ -వాది
Vs
1. శ్రీ శానం విజయ గణేష్ -ప్రతివాది

వాది పై నంబరు దావా బాకీ రాబట్టుకొనుటకు, ప్రతివాదిపై దాఖలు చేయటమైనది. ప్రతివాది పై నెంబరు దావా ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపుతున్నప్పటికి అందలి విషయములు తెలుసుకుని ఏదో కారణం చెప్పి కావాలని నోటీసులు తీసుకొనకుండా బుద్ధిపూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టు వారు ప్రతివాది పై అమలు జరగవలసిన నోటీసులు పేపరు ప్రకటనల ద్వారా తెలియచేయుటకు వాదికి అనుమతి జారీ చేసినారు. కనుక ప్రతివాది, పై నంబరు O.S. No. 95/2022 దావాలో వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని **ది. 21-08-2023వ సంవత్సరం తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్న ఎడల తెలియచేయవలెనని, లేని ఎడల ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయటమైనది.

By Order dt: 06-07-2023

నిమ్మగడ్డ పుల్లారావు, న్యాయవాది
కొవ్వూరు, సెల్: 7997945148